VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 04-11-2023 సంపుటి : 06 సంచిక : 60 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'మై లార్డ్' అని అనడం ఆపండి.. నా జీతంలో సగం ఇస్తా: సుప్రీంకోర్టు న్యాయమూర్తి



న్యూఢిల్లీ: కోర్టులో విచారణ సందర్భంగా న్యాయవాదులు పదే పదే న్యాయమూర్తులను 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్స్' అని సంబోధించడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అసంతృప్తి చెందారు. ఆ సీనియర్ న్యాయవాదిఅలా అనడం ఆపితే తన జీతంలో సగం ఇస్తానని అన్నారు. బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఏఎస్ బొపన్న, పీఎస్ నరసింహతో కూడిన ధర్మాసనం ఒక పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది పలుమార్లు 'మై లార్డ్','యువర్‌లార్డ్‌షిప్స్'అనిన్యాయ మూర్తులను సంబోధించారు. కాగా, బ్రిటీష్ బానిస వలస పాలన నాటి ఈ పదాలు వాడకంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి పీఎస్ నరసింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మై లార్డ్స్' అని ఎన్నిసార్లు చెబుతావు. ఇలా చెప్పడం మానేస్తే నా జీతంలో సగం ఇస్తా' అని ఆ సీనియర్ న్యాయవాదితో అన్నారు. "మై లార్డ్స్' కు బదులుగా 'సర్' అని ఎందుకు అనకూడదు' అని ప్రశ్నించారు. 'మై లార్డ్స్'అనిఆసీనియర్‌లాయర్‌ఎన్నిసార్లుఅంటారోతాను లెక్కపెడతానని ఆయన వ్యాఖ్యానించారు.మరోవైపు ఏ న్యాయవాది కూడా న్యాయమూర్తులను 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్' అని సంబోధించకూడదన్నతీర్మానాన్నిబార్‌కౌన్సిల్‌ఆఫ్‌ఇండియా2006లో ఆమోదిం చింది. అయినప్పటికీ న్యాయవాదులు దానిని పాటించడం లేదు.

# ఎపిలో కులగణనకు ప్రభుత్వం నిర్ణయం

సామాజిక, ఆర్థిక అంశాల ఆధారంగా గణన
పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో పరిశ్రమల ఏర్పాటు
కర్నూల్ నేషనల్ లావర్సిటీకి వంద ఎకరాలు
6790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు
ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు



అమరావతి,నవంబర్3(: ఏపీలో కుల గణన, సామాజిక, ఆర్థిక అంశాల గణన చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే, పెట్టుబ డుల ప్రోత్సాహక బోర్డులో పరిశ్రమల ఏర్పాటు, 6790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రతిపాదన, ఏపీలో పరిశ్రమలకు కొత్త భూ కేటాయింపు విధానానికి ఆమోదం తెలిపింది. కర్నూలులో నేషనల్ లా వర్శిటీకి మరో 100 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.సీఎం జగన్ అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ శుక్రవారం జరిగింది. ఉదయం 11 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్ కేబినెట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించి మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. మొత్తం 38 ప్రతిపాదనలపై సమావేశం లో చర్చించారు. జర్నలిస్టులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి ఇళ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి జర్నలిస్టుకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించి ంది. జగనన్న సురక్ష కార్యక్రమా నికి మంత్రి వర్గం అభినందన లు తెలిపింది. అణగారిన వర్గాల అభ్యున్నతి కి కులగణన మరింత ఉపయోగపడు తుందని సీఎం జగన్ తెలిపారు. మంత్రులందరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. అలాగే, పోలవరం నిర్వాసితుల ఇళ్ల పట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్ కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపున కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్ పై రాయితీ ఇచ్చేందుకు నిర్ణయించింది. దీని వల్ల ప్రభుత్వంపై రూ.766 కోట్ల భారం పడనుందని, అయితే, 50 వేల మంది కార్మికులు దీనిపై ఆధార పడినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేబినెట్ తెలిపింది. అలాగే, కర్నూలు జిల్లాలో 800 మెగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప జిల్లాల్లో ఎక్రెన్ ఎనర్జీకి 902 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 5,400 ఎకరాల భూమి కేటాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకూ ఆరోగ్య శ్రీపై మరోసారి అవగాహన కార్యక్రమం నిర్వహించను న్నారు. అలాగే, క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్ – 1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయిం చింది. పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపైనా కేబినెట్ లో చర్చ జరిగింది. మున్సిపాలి టీలో రూ.8 కోట్ల రుణ సేకరణకు అనుమతించాలని కేబినెట్ కు పురపాలక శాఖ ప్రతిపాదనలు పంపింది. నవంబరులో సంక్షేమ క్యాలెండర్ అమలు, రైతు భరోసా ఆర్థిక సాయం పంపిణీకి ఆమోదం పౌర సరఫరాల కార్పొరేషన్ రుణం తీసుకునేందుకు అనుమతి. ధాన్యం సేకరణ కోసం రూ.5 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఆమోదంసైన్డ్ భూములకు యాజమాన్య హక్కుల కల్పన. 467 అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ఆమోదంతూ.గో, సత్యసాయి జిల్లాల్లో రవాణా శాఖ యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్య శ్రీ యాప్ డౌన్ లోడ్ చేసుకునేలా నిర్ణయం, ప్రభుత్వ హైస్కూళ్లలో సాంకేతిక నైపుణ్యం కోసం ఇంజినీరింగ్ కళాశాలలతో మ్యాపింగ్ ఇవ్వనున్నారు. విద్యుత్ బస్సులు, ట్రక్కుల తయారీ సంస్థ పెప్పర్ మోషన్ సంస్థకు చిత్తూరు జిల్లా భూకేటాయింపుకు ఆమోదం ఇచ్చారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఎన్టీపీసీకి అనుమతిస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి కులగణన ప్రారంభం అవుతుందని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన కృష్ణ తెలిపారు.

## జర్నలిస్టులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్



అమరావతి: జర్నలిస్టులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందిం చిం ది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ ఆమోదం తెలిపింది .ప్రతిజర్నలిస్ట్‌కు3 సెంట్ల స్థలం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టు న్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనల కు.. రూ. 19 వేల కోట్ల పెట్టుబ డుల పరిశ్రమల ఏర్పాటు, సమగ్ర కులగణన, ఏపీలో జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితర అంశా లపై చర్చించిన కేబినెట్ అందుకు ఆమోదముద్ర వేసింది. కులగణ నకు ఏపీ కేబినెట్ ఆమో దం తెలిపింది. అణగారిన వర్గాల అభ్యు న్నతికి కులగణన మరింత ఉపయోగపడుతుందని సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నా రు. అదే సమయంలో జ.గనన్న సురక్ష కార్యక్రమానికి కేబినెట్ అభినంద నలు తెలిపింది. ఈ మేరకు సీఎం జగన్ మాట్లాడు తూ.. మంత్రులం దరూ జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగస్వా మ్యులు కావాలని ఆదేశించారు.

## కర్నూలు నగరానికి తాగునీటికి ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో అనధికారికంగా నీటిని తరలించకూడదు

### నగరానికి నీటి సరఫరా కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తగిన చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ డా.జి సృజన

కర్నూలు, నవంబరు, 02 :వర్షాభావ పరిస్థితుల్లో కర్నూలు నగరానికి తాగడానికి నీళ్లు లేవు..ఇలాంటి పరిస్థితుల్లో అనధికారికంగా నీటిని తోడేస్తే ఎలా అని జిల్లా కలెక్టర్ డా.జి సృజన పేర్కొన్నారు.×గురువారం కర్నూలు నగరానికి నీటి సరఫరా, రానున్న రోజుల్లో నీటి ఎద్దడి కలుగుతున్న నేపథ్యంలో నగర మేయర్, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో త్రాగునీటికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడనున్నాయన్నారు.. ఈ పరిస్థితుల్లో అనధికారికంగానీటి తోడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..సంబంధిత గ్రామాల రైతులకు వాటిపై అవగాహన కల్పించి రబీ పంటలు వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, పోలీసు, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో అనధికార మోటర్లను ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ..గాజులదిన్నె ప్రాజెక్టు ప్రాంతాలలో రైతులు ఎక్కువ శాతం వరి సాగుచేస్తున్నారని, తాగునీటికి నీరు లేని పరిస్థితుల్లో ఎక్కువ నీటి వినియోగం కలిగిన వరి పంట స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ని ఆదేశించారు. కర్నూలు నగరానికి నీటి సరఫరా అంశంపై ప్రత్యామ్నాయ చర్యల గురించి కూడా కలెక్టర్ అధికారులతోచర్చించారు.. టీబీ డ్యాం నుండి సుంకేసుల రిజర్వాయర్కు రావలసిన ఒక టీఎంసీ నీరు, గాజుల దిన్నె ప్రాజెక్టుకు హంద్రీనీవా నుంచి నీటి తరలించేలా అనుమతి అంశాలపై ఇరిగేషన్ సెక్రటరీ తో మాట్లాడుతామని కలెక్టర్ తెలిపారు.నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టులో హంద్రీనీవా నీటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుంకేసుల నుంచి కర్నూలు వరకు జరుగుతున్న పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇన్ టేక్ వెల్ నిర్మాణం గురించి కర్నూలు ఎమ్మెల్యే అధికారులను ఆరా తీశారు.. కర్నూలు నగర ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేయర్,ఎమ్మెల్యేఅధికారులను కోరారు.మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ మంచి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఈ సమావేశం నిర్వహించుకోడం జరిగిందన్నారు. కర్నూలు పట్టణానికి సుంకేసుల రిజర్వాయర్ ద్వారా 21 కిమీ ఓపెన్ ఛానల్ ద్వారా కేసి కెనాల్ ద్వారా తీసుకొని మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ లో నీటిని నిలువ చేసుకొని కర్నూలు పట్టణానికి నీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సుంకేసుల రిజర్వాయర్ లో 0.5 టీఎంసీ నీరు మాత్రమే ఉండడంతోపాటు సమ్మర్ స్టోరేజ్ ర్యాంకును కూడా పూర్తిస్థాయిలో నింపుకోవడం జరిగిందని తెలిపారు. అయితే గత కొద్ది రోజుల నుండి నీరు తక్కువ స్థాయిలో ఉండడం వల్ల కార్పొరేషన్ మోటార్ల ద్వారా నీటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోకి సరఫరా చేయలేకపోతున్నామన్నారు. జిల్లాలో ఉన్న నీటి ఎద్దడిని నివారించడానికి గాను ప్రతి సంవత్సరం హోస్పేట్ డ్యామ్ నుంచి రెండు టీఎంసీల నీటిని అక్టోబర్ లో ఒక టిఎంసి, నవంబర్ లో ఒక టీఎంసీ విడుదల చేసే వారని, అయితే ఈసారి అక్టోబర్ లో విడుదల చేయాల్సిన ఒక టీఎంసీ నీటిని విడుదల చేయలేదని, నవంబర్ లోనైనా నీటిని విడుదలకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఒకవేళ హోస్పేట్ నుంచి నీరు విడుదల కానీ ఎడల ప్రత్యామ్నాయ మార్గంగా గాజులదిన్నె ప్రాజెక్ట్ నుంచి కర్నూలు బ్రాంచ్ కెనాల్ ద్వారా ఉల్చాల వాగు ద్వారా నీటిని తీసుకొని కేసి కెనాల్ నుంచి ద్వారా మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ లో నీటిని నిలువ చేసుకొని అవకాశం ఉందన్నారు.

## సమార్థ్యా పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03 :-అన్ని పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై సర్వే కొరకు నిర్వహించిన పరీక్షలను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆకస్మికంగా పరిశీలించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కెఎన్ఎమ్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 3, 6, 9 తరగతులనుండి తరగతివారీగా ఎంపికచేసిన 30 మంది విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 3, 6, 9 తరగతులనుండి తరగతి వారీగా ఎంపికచేసిన 30మంది విద్యార్థులకు నిర్వహించిన పరీక్షను కలెక్టర్ పరిశీలించారు.జిల్లావ్యాప్తంగా ఎంపికచేసిన 1116 పాఠశాలల్లో , 28938 మంది విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొన్నారు. అలాగే 2232 మంది ఉపాధ్యాయులు,1116 మంది ప్రధానోపాధ్యాయులకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తారని డీఈఓ సుధాకర్ రెడ్డి కలెక్టర్ కు వివరించారు. అనంతరం సర్వ శిక్ష అభియాన్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి శుక్రవారం పోలీసుల గ్రీవియన్స్ డే

### నంద్యాల జిల్లా ఎస్పీ కె . రఘువీర్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03 :- నంద్యాల ఎస్పీ కార్యాలయం యందు ప్రతి శుక్రవారం పోలీసుల సిబ్బంది సంక్షేమానికి గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తున్న ట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 04 పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు , ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.

# సంపాదకీయం

శనివారం 04-11-2023

## ఎన్నికలల్లో డబ్బులే..డబ్బులు

తరాలు మారినా తలరాత మారడం లేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఇది ప్రభుత్వ వైఫల్యమా? లేదా ప్రజల వైఫల్యమా? నీతి, నిజాయితీ, న్యాయం పట్ల నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకోకుండా, డబ్బులు ఇచ్చినవారినే ఎన్నుకోవడమే దీనంతటికి కారణంగా చెప్పవచ్చు. దీనిని బట్టి ప్రజలు అభివృద్ధి కోరుతున్నారా? అవినీతి కోరుతున్నారనేది అర్థం కానీ ప్రశ్నగా మారింది. ప్రతినిధుల నేరచరిత్ర ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చడమే కాకుండా, ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. అప్పుడే ఓటరు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంది. అంతేకాకుండా అభ్యర్థి గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడినట్లైతే ఆ సమయంలో ఓటర్లు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులుబాటు కల్పించాలి. దీనివల్ల అవినీతిని అరికట్టే అవకాశముంది. ప్రస్తుతం కొన్ని దేశాల్లో రీకాల్ సిస్టమ్ అమలులో ఉంది. ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ఇలాంటి చట్టాల కోసం యువత కృషి చేయాలి. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. ప్రస్తుతం 90 శాతం మంది నాయకులు అవినీతిపరులు అయితే 10 శాతం మంది నిజాయితీ గల నాయకులున్నారు. ఉదాహరణకు గుమ్మడి నర్సయ్య 5 సార్లు ఎమ్మెల్యేగా చేసినా ఇప్పటికి సాధారణ జీవితం కొనసాగించడం గొప్ప విషయం. సమాజానికి గుమ్మడి నర్సయ్య లాంటి వ్యక్తులు అవసరం. ఈరోజుల్లో ఒకసారి ఎమ్మెల్యే అయితేనే తరాలకు సరిపడా సంపాదన వెనకేసుకుంటున్నారు. గుమ్మడి నర్సయ్య లాంటి వాళ్ళు సంపాదన కోసం కాకుండా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడు. ఇలాంటి వారిని ప్రజలు ఎందుకు ఎన్నుకోరు? ప్రజలే మోసపోతున్నారు కానీ నాయకులు మోసం చేయడం లేరన్న విషయం గమనించాలి. సమాజంలో మార్పు రావాలంటే సమస్యలపై పోరాడే నాయకుడు కావాలి. అప్పుడే పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోని సరైన నాయకుడిని ఎన్నుకోవాలి. పేదోడి కల నెరవేరాలంటే. ఓటు ఆయుధంగా ఉపయోగించిన నాడే సాధ్యపడుతుంది. అభివృద్ధి కోరుకున్నట్లైతే అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి, అవినీతి కోరుకున్నట్లైతే అవినీతిపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అన్ని పార్టీలు డబ్బులు పంచడం మామూలే. అయితే ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అనేది ఆలోచించవలసిన ప్రశ్న. డబ్బులు ఎక్కువ ఇచ్చేవాడికా? అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న నాయకుడికా? చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు ఓటు వేసే సమయంలోనే సరైన నిర్ణయం తీసుకోవాలి. సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యత అవగాహన తప్పనిసరి. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలు సంతోషంగా ఓటు వినియోగించడానికి ముందడుగు వేసేవారు. కారణం ఇచ్చిన హామీలు నెరవేరుతాయని, నిరుపేదలకు చేయూత అందుతుందని. అప్పట్లో నాయకులు ఇచ్చే హామీలు అలా నమ్మదగినవిగా ఉండేవి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు! ఒకాయన ఈసారి మేము గెలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువే ఇస్తామని, మరొకాయన మేము గెలిస్తే అంతకంటే తక్కువకు ఇస్తామని హామీలిస్తున్నారు. అది సాధ్యమయ్యే పనేనా? అనేది ఓటరు ఆలోచన చేయాల్సిన అవసరముంది. నిత్యావసర వస్తువుల ధరలు మండుతూనే ఉంటాయి. ధరలు పెరగడానికి కారణాలు వెతుకుతూ ప్రజలను మభ్య పెట్టడం తప్ప ప్రయోజనం ఉండదు. అది నాయకుల కనికట్టు మంత్రం. ఊక దంపుడు ఉపన్యాసాలు తప్ప ఉపయోగపడే ఉపన్యాసం ఒకటి ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. ఓట్లు దగ్గరపడ్డాక జనాలలో వ్యతిరేకత రాకుండా ఉండటం కోసం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి ఓట్లు అయినాక అంతకంత పెంచడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. అంతేకాకుండా ఓట్లకు ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది. తాగనివాడికి కూడా తాగడం నేర్పుతారు తాగుడుకి బానిసను చేసి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తారు. ఓట్లేసే జనాలు ఎర్రిపప్పలు అనుకుంటారేమోగాని జనాలు తిరగబడితే అదోలా ఉంటుందన్న సంగతి నాయకులు ఎరుగరు. ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత రేషన్ లాంటి పథకాలు ప్రజలకు అవసరం అంతేగాని పెన్షన్ పథకాలు పెట్టి సోమరిపోతులను చేస్తున్నారు. ఏ పని చేయక అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవడం ఎలా అనేది ప్రజలకు పెద్ద సవాలే.. నిజాయితీ నాయకుడిని గుర్తించి ఓటు వేయాలి!

## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

### డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03:-జగనన్న ఆరోగ్యసురక్ష లో మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పెర్కున్నారు . శుక్రవారం ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ క్యాంపును హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పరిశీలించారు . తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి . పలువురు డాక్టర్లు . సచివాలయ హెల్త్ సెక్రటరీలు . ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలి :రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03 :- ప్రతి సచివాలయం లో 3 నుంచి 5 గంటల వరకు ప్రతి రోజూ స్పందన కార్యక్రమం నిర్వహించాలని కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 35 వార్డ్ సచివాలయం ను కమిషనర్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయం నందుపలురిజిస్టర్లు పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, లబ్దిదారుల యొక్క లిస్టు లు పరిశీలించారు. ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

## ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపులు శ్రీనివాసులు తాసిల్దార్



నంద్యాల--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03- నంద్యాల పట్టణం. మరియు మండలం లో గల వివిద గ్రామాల్లో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు వంటి సవరణలో చేయుటకు 4, 5 తేదీల్లో బిఎల్వోలు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారని తహసీల్దార్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 9వ తేదీ లోపల ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. శని, ఆదివారాల్లో బీఎల్వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో ఉండాలన్నారు. వివరాలకు తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కమిషనర్ రవి చంద్రా రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 03 :: నంద్యాల పట్టణంలో సచివాలయ సిబ్బందితో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం యందు నిర్వహించిన సమావేశంలో కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. సచివాలయ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ బయోమెట్రిక్ హాజరునురోజుకు మూడు సార్లు ప్రతిరోజుఉదయం 10:30 గంటల లోపు,తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి3.00 గంటల మధ్య స్పందననిర్వహణ కోసం, సాయంత్రం5.00 గంటల తర్వాత చివరిగానమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరుహాజరు కావడం జరుగుతోందన్నారు. స్పందనకు వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సిన రాబడిని తప్పకుండా వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్లు. శానిటరీ సెక్రటరీలు. అమెనిటీస్. తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనలో దళిత బిడ్డకు అవమానం : నారా లోకేశ్

అమరావతి,నవంబర్3 : సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మనే బాధితుడైతే దళితులకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకూ ఎంతోమంది దళితబిడ్డలు బలి కాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటల పాటు చిత్రహింసల పాల్జేయడమేగాక... దాహం వేసి మంచినీళు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని నారా లోకేష్ పేర్కొన్నారు.



## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

### ప్రభుత్వాన్ని దుయ్యబట్టిన మాజీ ఎమ్మెల్యే డా.బి.వి.జయ నాగేశ్వర రెడ్డి.





ఎమ్మిగనూరు నవంబర్ 03 విభారె న్యూస్.జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకునియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి "బాబు ష్యూరిటీ - భవిశత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంను ఎమ్మిగనూరు పట్టణంలోని 5వ వార్డు యందు నిర్వహించి వార్డులోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి రాబోవు రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా చేపట్టబోయే కార్యక్రమాలను గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ, అధికార వైసిపి పార్టీ వైఫల్యాలను, కక్షసాధింపు చర్యలను గురించి ప్రజలకు వివరించారు. నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి.

## వార్డుల అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి





ఎమ్మిగనూరు నవంబర్ 3 విభారె న్యూస్.ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం 32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింది రూ 20 లక్షలు, జనరల్ ఫౌండ్ కింది రూ. 25 లక్షలు, మొత్తం 45 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైన్లు నిర్మాణానికి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే వారి ధ్యేయం...



ఎమ్మిగనూరు నవంబర్ 03 విభారె న్యూస్.దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తున్న దామోదరం సంజీవయ్య కుటుంబం నిరంతరం ప్రజల పక్షమే ఉంటారని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు అన్నారు. కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా మైనార్టీ నాయకులు ఆయనను సన్మానిస్తూ దామోదరం కుటుంబం పదవుల కోసం వెంపర్లాడరని వాటికవే వారిని వరిస్తాయని, రాధాకృష్ణమూర్తి ఉన్నత స్థాయికి చేరుకొని గొప్ప నాయకుడిగా ఎదగాలని కాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులకు రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# సేవామూర్తులకు ఆవార్డులతో సత్కారం.
## – రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ అధినేత బి.రత్నకుమారి.



కర్నూలు నవంబర్ 3 విభారె న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాలలోని సేవామూర్తులకు అవార్డులతో సత్కరిస్తామని రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ అధినేత బి రత్నకుమారి శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రతి రంగంలో నిత్యం అనేకమంది నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని,అలాంటి వారిని గుర్తించి వారిని అవార్డులతో సత్కరించనున్నట్లు ఆమె వెల్లడించారు.మాజీ రాష్ట్రపతి ఏరో స్పేస్ సైనీటిస్ట్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 92 వ జయంతినీ పురస్కరించుకొని నవంబర్ 20 న కర్నూల్ నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.నాటక రంగం, రచయితలు,డైరెక్టర్స్, డాక్టర్స్,విద్య, వైద్య, న్యాయవాద,సానీస్కృతిక, సంగీత, నృత్య, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రభుత్వ, ప్రవేట్ రంగ సంస్థల వారిని ఆహ్వానిస్తున్నామని బి.రత్నకుమారి తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు మీ ఫోటోతో పాటు పూర్తి వివరాలతో నవంబర్10వ తేదీ లోపు 7569425354 ఈ నెంబర్ కు వాట్సప్ చేసి దరఖాస్తు చేసుకోవాలని రాజకుమార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్తాపకురాలు బి రత్నకుమారి తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులకు సన్మానం..



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 03 విభారె న్యూస్. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గము నందు కర్నూలు జిల్లా నుండి మాజీ ఎమ్మెల్సీ మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ని ఉపాధ్యక్షులుగా, కోడుమూరు కాంగ్రెస్ ఇన్చార్జి దామోదరం రాధాకృష్ణ ని ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి ముస్లిం మైనార్టీ డిపార్ట్మెంట్ నాయకులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డిపార్ట్మెంట్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్,ప్రధాన కార్యదర్శి ఖాద్రి, డిసిసి కార్యదర్శి ఎజాస్ జిల్లా కార్యదర్శి వశీభాష, వసీం మొదలగువారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగినది.

# చిత్తూరు వైసీపీలో విబేధాలు



తిరుపతి, నవంబర్ 3, చిత్తూరు వైసీపీ నేతల్లో కొన్ని రోజులుగా వర్గ విభేదాలు, వైషమ్యాలు తలెత్తుతున్నాయి. ఈ విభేదాలు తాజాగా కూడా బయటపడ్డాయి. చిత్తూరులో వైసీపీ చేపట్టిన సామాజిక సాధికారిక యాత్రలో నాయకుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించింది. జిల్లా పెద్దగా పేరుందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. నేతల మధ్య సఖ్యత కుదరకపోవడం వల్లే మంత్రి పెద్దిరెడ్డి ఎక్కడ మాట్లాడలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రి మాట ఓ నేత పెడచెవిన పెట్టినట్లు సమాచారం. దీనికి తోడు రెండు రోజులుగా చిత్తూరులో బస్సు యాత్రకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఇతర నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ల స్థలాల విషయంలో సైతం వర్గ విభేదాలు, మనస్పర్థలు వచ్చినట్లు తెలిసింది.తొలుత చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ కొందరి నేతలకు చెప్పకుండా పలమనేరు రోడ్డులో ఏర్పాటు చేయడంపై సైతం నేతల మధ్య సఖ్యత లేదనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సాధికార సామాజిక బస్సుయాత్ర కార్యక్రమం చిత్తూరు నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో విజయవంతం కాలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు సాక్షాత్తు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి సభా వేదిక వద్ద వరకు ఎక్కడ ఒక మాట కూడా మాట్లాడక పోవడంపై పార్టీ నేతలు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. కేవలం నేతల మధ్య వర్గ విభేదాల వల్లే మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడకుండా వెళ్లిపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా మంత్రి రోజా చివర్లో వచ్చి అప్పుడే వెళ్లిపోవడంతో పాటు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మధ్యలోనే వెళ్లిపోయారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి సైతం ఎంఎస్ఆర్ సర్కిల్ దగ్గర జరుగుతున్న బహిరంగ సభ నుంచి అనుచరులతో అలిగి వెళ్లిపోవడం చర్చనీయాంగా మారింది.

# లక్షితని చంపిన చిరుత ఎక్కడ...

తిరుపతి, నవంబర్ 3, తిరుమల నడక మార్గాల్లో చిరుతల భయం భక్తులను వీడేలా లేదు. అలిపిరి నడక మార్గంలో చిరుతల అలజడిపై కొనసాగుతున్న నిఘా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈనెల 24, 25 న అలిపిరి నడక మార్గంలోని 7వ మైలు నుంచి నరసింహ స్వామి ఆలయం వరకు చిరుతలు ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరా ఇమేజెస్ బయటపెట్టాయి. నడక మార్గానికి దగ్గరగానే చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరా లో కనిపించిన చిరుతలు చాలా చోట్ల సందడి చేశాయి. రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల లోపు చిరుతలు సంచరిస్తూ ట్రాక్ కెమెరాల్లో చాలా చోట్లనే కనిపించాయి. దీంతో టీటీడీ భక్తులను అప్రమత్తం చేసింది. నడక మార్గంలో వచ్చే భక్తులను తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తోంది. మరోవైపు రెండు నడక మార్గాల్లో ఆంక్షలను యధావిధిగానే అమలు చేస్తుంది. అయితే గత ఆగస్టు 11న లక్షితపై దాడి చేసి చంపిన చిరుతను ఇప్పటిదాకా అటివిశాఖ గుర్తించలేక పోతోంది.నడక మార్గంలో ఆపరేషన్ కంటిన్యూ చేసి ఇప్పటిదాకా 6 చిరుతలను బంధించిన అటవీశాఖ బంధించిన 6 చిరుతల్లో రెండు చిరుతలు దట్టమైన అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టింది. ఒక చిరుతను తలకోన అటవీ ప్రాంతంలో మరో చిరుతను గుండ్ల బ్రహ్మేశ్వరం అడివి ప్రాంతంలో వదిలిపెట్టిన అటవీశాఖ ఒక చిరుతను విశాఖ జూకు తరలించి విముక్తి కల్పించింది. ప్రస్తుతం తిరుపతి జూ లో ఉన్న మూడు చిరుతల్లో రెండు చిరుతలకు కొరపళ్లు లేకపోవడంతో జూ లో ఉంచాలని కూడా నిర్ణయం తీసుకుంది. మరో చిరుత ను అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేందుకు సిద్ధమైంది. అయితే జూలో ఉన్న మూడు చిరుతల్లో లక్షితపై దాడి చేసిన చిరుత ఉందేమోనన్న అనుమానంతో నమూనాలు సేకరించి పరీక్షలకు పంపింది.ఇప్పటిదాకా రాని రిపోర్ట్ లుతో పరేషాన్ అవుతున్న అటవీశాఖ లక్షితపై దాడి చేసిన చిరుతను నిర్ధారించలేకపోతోంది. తిరుపతి జూలోనే ఉన్న మూడు చిరుతలను ఉంచి వాటి ఆలనా పాలనా చూస్తోంది. అయితే గత వారం రోజులుగా నడకమార్గానికి దగ్గర్లోనే సంచరిస్తున్న చిరుతలు, ఎలుగుబంట్లు పై నిఘా పెంచిన అటవీశాఖ సిబ్బంది ట్రాప్ కెమెరాల్లో లభించిన ఇమేజెస్ ద్వారా చిరుతల కదలికలు గుర్తించే పనిలో ఉంది. ఆయా లొకేషన్లలో బోన్లు ఏర్పాటు చేసింది. అందుబాటులో ఉన్న 10 బోన్లను సిద్దంగా ఉంచుకున్న అటవీ శాఖ నడక మార్గంలో చిరుతల సంచారం పై క్లోజ్ గా మానిటరింగ్ చేస్తోంది.నడకమార్గానికిఇరువైపులా200వందల మీటర్ల దాకా నిఘా కొనసాగిస్తోంది.నడక మార్గంలోభక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ కూడా హెచ్చరిస్తోంది. అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గాల్లో యధావిధిగానే ఆంక్షలను టీటీడీ అమలు చేస్తోంది.

# కడప జిల్లాల్లో తీవ్ర కరువు ఛాయలు

కడప, నవంబర్ 3, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో తీవ్ర కరువు ఛాయలు అలుముకున్నాయి. గత ఐదారు ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది కనిపిస్తున్నాయి. వర్షాభావం, ప్రాజెక్టులకు చాలినంత నీటి సరఫరా లేక సాగు భూములన్నీ బీడుగా మారిపోయాయి. అయినా అంతా బాగానే ఉందని అధికారులు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే,17 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వానికి నివేదికలు పంపడం గమనార్హం.జిల్లాపై నైరుతి రుతు పవనాలు కరుణించక పోయినా, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఈశాన్య ఋతుపవనాల ప్రభావంతో వర్షాలు బాగా కురిసేవి. ఈ సారి వాన జాడే లేకుండా పోయింది. తీవ్ర వర్షాభావం, మరోవైపు శ్రీశైలం నీరు రాకపోవడంతో, జిల్లాలోని 95 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన ప్రధాన సాగు నీటి వనరు అయిన కేసీ కెనాల్‌కు చుక్క నీరు లేకుండాపోయింది. మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాలకు బ్రహ్మ సాగర్ నుంచి కూడా నీరు వదలకపోవడంతో, చెరువులు, చిన్నచిన్న ప్రాజెక్టులు ఎండిపోయాయి. ఇదే కాకుండా గండికోట రిజర్వాయర్, దాన్ని ఎత్తిపోతల పథకాలు, సర్వాయి సాగర్, వామికొండ ప్రాజెక్టుల కింద కూడా ఖరీఫ్ సాగు తగ్గింది. ఈ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా బీడు భూములు దర్శనమిస్తున్నాయి.జిల్లాలో మొత్తం 36 మండలాలు ఉండగా, 17 మండలాల్లో కరువు ఉందని అధికారులు తేల్చారు. ప్రభుత్వానికి నివేదిక పంపారు. అయినా, స్పందన లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలు సీఎం సొంత జిల్లాలో కరువు లేదన్నట్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం కడప తో పాటు విభజిత అన్నమయ్య జిల్లా పైన కూడా కరుణ చూపలేదు. ఈ జిల్లాలోని 30 మండలాల్లో 23 మండలాల్లో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 18 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ప్రతిపాదన పంపారు. ఇందులో గాలివీడు, చిన్నమండెం, రాయచోటి,లక్కిరెడ్డిపల్లి,రామాపురం,గుర్రంకొండ, కలకడ , ఖమ్మవారిపల్లి,పీలేరు, టి.సుండుపల్లి, వీరబల్లి, తంబళ్ల పల్లి,పెద్దమండెం, కొరకులకోట, పెద్ద తిప్ప సముద్రం, బోరంగి కొత్తపేట, నందలూరు, పెనుగూరు మండలాలు ఉన్నాయి.వైయస్సార్ కడప జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం ప్రకటన చేయకపోవడం ఇక్కడి రైతులకు ద్రోహం చేయడమే. బోర్ల కింద సాగవుతున్న అరకొర పంటలు కూడా చేతికి రాని దుస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాలో గత నెల 5 ,6 తేదీల్లో సీపీఐ బృందం పర్యటించింది. ప్రభుత్వం రైతును ఆదుకోవాల్సింది పోయి ఉన్న కరువును కూడా లేదని మభ్యపెట్టేందుకు ప్రయత్నించడం దుర్మార్గం– గాలి చంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి

# ఏపీలో మరో కొత్త పార్టీ


విజయవాడ, నవంబర్ 3,ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త పార్టీ ప్రారంభమైంది. ఏపీ పెన్షనర్స్ పార్టీ పేరుతో కొత్త పార్టీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పి.సుబ్బరాయన్ ప్రకటించారు. ఈ మేరకు ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.సుబ్బారాయన్ మాట్లాడారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఒక రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచనతో పెన్షనర్స్ పార్టీని స్థాపించడం జరిగిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోందని.. పెన్షనర్ల ప్రయోజనాలను ప్రభుత్వం కాల రాస్తోందని ధ్వజమెత్తారు. పెన్షనర్స్ మెడికల్ బిల్లులు, సకాలంలో పెన్షన్‌లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ విధానాలపట్ల విరక్తితో తాను ఏపీ పెన్షనర్స్ పార్టీని స్థాపించినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను పట్టించుకోవడం లేదు.. పెన్షనర్లపట్ల నిర్లక్ష్యం, రైతులంటే చులకన భావం చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేధావుల తమ పార్టీలోకి రావాలని ఏపీ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పి.సుబ్బరాయన్ ఆహ్వానించారు.ఇకపోతే ప్రతీ ఏడాది జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన వైఎస్ జగన్ తీరా అధికారంలోకి వచ్చాక ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయడం లేదని ఏపీ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పి.సుబ్బరాయన్ విమర్శించారు. అంతేకాదు టీచర్‌లను సారా దుకాణాల్లో పని చేసే వారిలా మార్చిందని...రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను చెప్పుకోవడానికి కూడా హోం మంత్రి అందుబాటులో ఉండటం లేదని ఏపీ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పి.సుబ్బరాయన్ వెల్లడించారు. ఇదిలా ఉంటే ఐఆర్ పేరిట పెన్షనర్స్ జీతాల్లో కోత పెట్టింది అని చెప్పుకొచ్చారు. రిటైర్ అయిన వాళ్లకు క్వాంటమ్ పెన్షన్‌లో కోత పెట్టడం ఏంటని మండిపడ్డారు.

# బాబును వెంటాడుతున్న కేసులు



విజయవాడ, నవంబర్ 3, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చంద్రబాబుపై వరస కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టయి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండి మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. అనారోగ్య కారణాలతో ఆయనకు నాలుగు వారాల పాటు బెయిల్ లభించింది. దీంతో ఆయన ప్రస్తుతం హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఆయనకు చికిత్స చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే చంద్రబాబుపై ఇప్పటికే స్కిల్ డెవలెప్‌మెంట్ కేసు ఉండగానే ఫైబర్ నెట్ కేసు నమోదయింది. ఇన్నర్ రింగ్ రోడ్డు స్కామ్ కేసులో కూడా చంద్రబాబును నిందితుడిగా చేరుస్తూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత మద్యం కేసులో చంద్రబాబు ఏ 3 నిందితుడిగా పేర్కొంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కూడా నిందితుడిగా చేర్చింది. తాజాగా మరో కేసును కూడా సీఐడీ చంద్రబాబుపై నమోదు చేయడం విశేషం.చంద్రబాబు సన్నిహితుల ఆస్తుల అటాచ్‌మెంట్‌కు పదివేల కోట్ల నష్టం... చంద్రబాబు పాలనలో ఇసుక అక్రమాలపై సీఐడీ విచారణ చేపట్టింది. దీనిపై కేసు నమోదు చేసింది. ఏపీఎండీసీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసింది ఈ కేసులో ఏ1 నిందితురాలుగా మాజీ మంత్రి పీతల సుజాత, ఏ2 నిందితుడుగా చంద్రబాబు, ఏ3 నిందితుడుగా చింతమనేని ప్రభాకర్, ఎ4 నిందితుడుగా దేవినేని ఉమామహేశ్వరరావుపై కేసు నమోదు చేసింది. చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయాలతో పదివేల కోట్ల మేరకు ఇసుక దోపిడీ జరిగిందని సీఐడీ విచారణలో వెల్లడయిందని తెలిపింది. వీటన్నింటిలో చంద్రబాబు బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంటుంది.చంద్రబాబు నాయుడిపై మరో కేసు నమోదైంది. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇసుక అక్రమాలపై కేసులో ఏపీ మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పీతల సుజాతా ఏ1, చంద్రబాబు నాయుడు ఏ2, చింతమనేని ప్రభాకర్ ఏ3, దేవినేని ఉమాలు ఏ4గా ఉన్నారు. వీరు అక్రమ మైనింగ్‌ల కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ ఎత్తున గండిపడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచ్చల విడిగా ఇసుక తవ్వకాలు జరిపారని తెలిపారు. గతంలో చంద్రబాబు చేసిన పర్యావరణ నష్టానికి సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ రూ. 100 కోట్లు జరిమానా విధించింది.ఉచితంగా పేదలకు ఇసుక అందిస్తామన్న ముసుగులో ఈ కుంభకోణానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టులను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించి అదినంత దోచుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉచితంగా ఎంత మంది పేదలకు ఇసుకను అందించారో రికార్డ్ బయటకు తీయాలని తెలిపారు. రాష్ట్రంలో 1000కు పైగా అక్రమ ఇసుక మైనింగ్ కేసులు నమోదయ్యాయి. వసూలు చేసిన పెనాల్టీ విలువ రూ. 40 కోట్లు ఇది సంబంధించి వివరాలను, వాటి లెక్కలను చూపించాలని ఇందులో చేర్చారు. "ఉచిత ఇసుక విధానం" ద్వారా ఖనిజ వనరుల దోపిడీదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన చట్టబద్ధమైన బకాయిలు కోట్లాది రూపాయలు చెల్లించలేదన్నారు. తమ పార్టీలోని రాజకీయ నాయకులకు లబ్ధి చేకూరే విధంగా ఈ పాలసీని తీసుకొచ్చినట్లు చెప్పారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని చెబుతూ మరిన్ని అంశాలు పొందుపరిచారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై జరిగిన పనులపై సామాజిక తనిఖీ



నల్లమాడ నవంబర్ 3 మండలం లో 2022-23 ఆర్థిక సంవత్సరం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై జరిగిన పనులపై సామాజిక తనిఖీ వారు ఐదు బృందాలుగా ఏర్పడి ఈ జి యస్ లో 668 పనులుకు గాను రూపాయలు 8.93 కోట్లు, పీ అర్ లో 1.82కోట్లు, పశువైద్యశాఖలో 0.77లక్షలు, అటవీ శాఖలో 1.13 లక్షలు తో కలిపి 10.94కోట్ల రూపాయలకు గత నెల 19 వ తేదీ నుండి నిన్నటి వరకు క్షేత్ర పరిశీలన చేసినారు. నేటి మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో అన్ని లోటుపాట్లను కూలంకుశంగా చర్చ చేశారు. ఈకార్యక్రమం వైస్ ఎంపీపీ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఉపాధి హామీ లో 25429/-రూపాయలు రికవరీ కి ఆదేశించారు , 15-20 శాతం మొక్కలు చనిపోయిన చోట రైతులతో తక్షణం నాటించిపించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు.పంచాయతీ రాజ్, శాఖలో పనులు సవ్యంగా వున్నాయని సామాజిక తనిఖీ బృందం తెలిపారు. కార్యక్రమంలో న్యాయనిర్ణయాధికారిగా డ్వామా పిడి రామాంజనేయులు, ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అధికారి రమణా రెడ్డి,ఎంపీడీఓ కొండన్న, ఏపిడి శ్రీనివాస రెడ్డి, యస్ అర్ పి నాగార్జున,పి అర్ ఏ ఈ గురురాజ్ గుప్తా, ఎపిఓలు సూర్యనారాయణ,శుభాన్, జే ఈ షేక్షావలి పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, భాస్కర్, సూర్యచంద్ర రెడ్డి, మండల్ కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ రసూల్, మరియు ఉపాధి సి ఓ,టి ఏ,ఎఫ్ ఏ లు డి అర్ పి లు పాల్గొన్నారు.

## మంత్రాలయం గడ్డ రాంపురం రెడ్డి సోదరులు అడ్డా

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.50.000 మెజార్టీతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి విజయం కాయం

**కంబాలదిన్నె గ్రామ.వైఎస్ఆర్సిపి నాయకులు..బోయ అల్లయ్య.**




పెద్దకడబూరు నవంబరు 03 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండల పరిధిలో కంబాలదిన్నె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు. బోయ అల్లయ్య.. శుక్రవారం. విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబాలు మా ఎమ్మెల్యే బాలనాగ రెడ్డికి అండగా ఉంటాం ప్రజలకు కష్టమొచ్చిందని తెలియగానే. మా ఎమ్మెల్యే బాలనాగరెడ్డి. యువ నేత ప్రదీప్ రెడ్డి.పురుషోత్తం రెడ్డి. రామ్మోహన్ రెడ్డి ఎలాంటి కష్టమొచ్చిన పరిష్కారం చేస్తున్నారు.. ఇలాంటి ఎమ్మెల్యే నాయకులు.దొరకడం. మేము. చేసుకున్న అదృష్టం... నిరుపేద కుటుంబాలకు పెద్దన్న.. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి ప్రదీప్ రెడ్డి.పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి. కష్టానికి ఫలితంగా.ఎలక్షన్ ఎప్పుడు వచ్చిన.50,000 మెజార్టీతో. గెలిపించి.రాంపురం రెడ్డి సోదరులకు గిఫ్ట్ గా ఇస్తాం. మంత్రాలయం. గడ్డ. రాంపురం రెడ్డి సోదరులు అడ్డా.

## కర్ణాటక మాజీ సీఎంను కలిసిన పురుషోత్తం రెడ్డి



మంత్రాలయం నవంబర్,3, (విభారే న్యూస్ )బెంగళూరులో కర్ణాటక రాష్ట్ర మాజీ సీఎం యడ్యూరప్పను ఏపీలోని ఆదోని డివిజన్ బీజేపీ ఇంఛార్జీ పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాసేపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చర్చించుకున్నారని అనంతరం కర్నూలు జిల్లా మంత్రాల యం మండలం కల్లుదేవకుంట బీపీఆర్ ఫామ్ హౌస్లో ఈనెల 19వ తేదీన తలపెట్టిన భూమిపూజ కార్యక్రమానికి ఆహ్వానించారు.

## శుక్రవారం ను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు..



ఎమ్మిగనూరు నవంబర్ 03 విభారె న్యూస్.పట్టణం లోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయం లో శుక్రవారం ను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాతః కాలంలోనే అమ్మవారికి ప్రత్యేక అర్చన, అలంకరణ చేసి నిమ్మ కాయల మాల వేసి అమ్మవారికి మహామంగళహారతినిర్వహించారు.భక్తులుఅమ్మవారిని దర్శించుకోవడానికివిరివిగాపాల్గొనిఅమ్మవారికృపకు పాత్రులై నారు. తదుపరి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. పై పూజా కార్యక్రమాలు అన్నియు ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు.

## ఆయకట్టుదారులకు సాగునీరు అందివ్వండి...

కోసిగి,నవంబర్ 03(విభారె న్యూస్) ఆయకట్టు దారులు వేసుకున్న తమ పంటలు చివరి దశలో ఉన్నందున సాగునీటిని పుష్కలంగా అందివ్వాలని అధికారులను కోసిగి మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పి మురళీ మోహన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున పి మురళీమోహన్ రెడ్డి స్థానిక నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఏఈ రాజేష్ ను కలిసి సాగునీటిపై ఇరువురు చర్చించారు. మండలంలోని 6,7,8,9ఏల్ కాలువలు,నారాయణ పురం డిస్ట్రిబ్యూట్,యంబిఆర్, గురురాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా దుద్ది,ముగలదొడ్డి రిజర్వాయరు ద్వారా రైతులకు అందిస్తున్న సాగునీటిని యల్ యల్ సి కాలువ వారబందు వల్ల సాగునీటిని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు అదనంగా మరో రెండు రోజులు అదనంగా సాగునీరు అందివ్వడం జరుగుతుందని, అనంతరం మురళీ రెడ్డి అయకట్టు దారులకు సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా సంభాషించారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, యన్ నాగరాజు,జంపాపురం బసిరెడ్డి,లస్కర్లు,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ కోసం ఉద్యమిస్తాం

ఎమ్మిగనూరు నవంబర్ 03 విభారె న్యూస్.విభజన హామీల అమల్లో మోడీ ప్రభుత్వం ఘోర విఫలం.అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినటువంటి విశాఖకు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని, యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్ కు పిలుపునిచ్చారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర,పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ ,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మోహన్ పిడిఎస్ఓ తాలూకా కార్యదర్శి సురేంద్ర బాబు తదితరులు మాట్లాడుతూ లాభాలు వస్తున్నాడు అంటే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు కరణ చేసి ఆదానికి అప్పగించే ప్రయత్నంలో కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,విశాఖ ఉక్కు



**నవంబరు 8 విద్యాసంస్థల బంద్ పోస్టర్ విడుదల.**

ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికులు ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళన నవంబర్ 8 నాటికి 1000 రోజులవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో బందు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అత్యంత వెనకబడినటువంటి రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో అమలు కావడం లేదని ఆరోపించారు. కడపలోక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం వల్ల రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను బిజెపి మోసం చేస్తుందని విమర్శించారు.విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సమరశీల పోరాటానికి విద్యార్థి యువకులు సిద్ధం కావాలని,అన్ని విధాలుగా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు విభజన హామీలు ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్ కన్నా అవుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వపై ఉద్యమాలు కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రంగస్వామి, అజిత్,ఖాదర్,సమీర్, రమేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 3 డోన్ ఐసిడిఎస్ ఆఫీస్ నందు ఏఐటీయూసీ నాయకుల సమక్షంలో అంగన్వాడీ సమస్యలమీద నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంఘాల తీర్మానం చేసినటువంవంటి డిమాండ్స్ గురించి అలాగే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ఎవ్వరు చేయవద్దని, అధికారుల ఒత్తిడిగి ఎవరు భయపడకుండా యూనియన్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని, ఎవరైనా మాటవినకుండా ఎఫ్ ఆర్ ఎస్ యాప్ చేస్తే వారు యూనియన్ మాటను దిక్కరించినవారు అవుతారని, తెలియచేసారు. ఒకవేళ అధికారులు భయపెడితే మా దృష్టికి తసుకునిరావాలని, అంగన్వాడీ లకి ఏఐటీయూసీ నాయకుల సహకారం, ధైరం, భరోసా ఉంటుందని, దీనికి అంగన్వాడీ టీచర్స్ అందరు సహకరించి ఒకే మాటమీద ఉండాలని తెలియచేసారు. ఈ నీరసనలో డోన్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాన్, పుల్లయ్యా, అంగన్వాడీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చాందిని, ఎస్తేరు, అంగన్వాడీ టీచర్స్ జయలక్ష్మి, షరీఫా, సుగుణ, మస్తాన్బి, లక్ష్మశ్వరి, నిర్మల, ప్రసన్న, ఉషారాణి,రాజేశ్వరి మరికొంతమంది అంగన్వాడీ టీచర్స్ అందరు పాల్గొనడమైనది.

# జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 3 స్థానిక డోన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఔ.నా.జ.ఎ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఔ.నా.జ.ఎ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డోన్ సీఐ ప్రవీణ్ కుమార్ , ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పాలం సుజాత రెడ్డి, 13 వా వార్డ్ కౌన్సిలర్ ౦.ఇ దినేష్ గౌడ్ మరియు కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణయ్య, శ్రీ విజేత స్కూల్ కరస్పాండెంట్ సుబ్బు యాదవ్ లు పాల్గొనడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడు ఉన్నటువంటి ఈ పోటీ ప్రపంచంలో చాలా కష్టపడి చదవాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చి విధంగా వారు వారి తెలివితేటలతో చదువులో రాణించుకుంటూ తోటి విద్యార్థులకు కూడా చదువులో ఉపయోగపడుతూ వారి తెలివితేటలను సామర్థ్యాన్ని పెంచుకోవాలని చెడు వ్యసనాలకు ప్రలోభాలకు లోను కాకుండా చదువు పట్ల మరియు గురువుల పట్ల విధేయతతో ఉండి మంచి ఉత్తమమైన విద్యావంతులుగా చదువులో రానివ్వాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పాలం సుజాత రెడ్డి మరియు 13వ వార్డు కౌన్సిలర్లు ౦.ఇ దినేష్ గౌడ్ లు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు కష్టపడే విధంగా కాకుండా విద్యార్థులు మంచి స్థాయిలో ఉండి వారి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చే విధంగా విద్యార్థులు తమ చదువును రాణించాలని వారు సూచించారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ౦.ఇ దినేష్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది శ్రీధర్ రెడ్డి, ఓబుల్ రావు చౌడప్ప చంద్రశేఖర్ ఇందిరా మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు సునీల్, అజయ్, మధు ,చరణ్ ,జగన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఇంటా నవరత్నాల వెలుగులు : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



గోనెగండ్ల నవంబర్3విభారెన్యూస్ప్రతినిధి :- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల కేంద్రమైనా గోనెగండ్లలో సచివాలయం 3 కోడ్ (11390581) లో ఐదవరోజుఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంతోషం, వెలుగులు నిండాయని మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" అన్నారు. గోనెగండ్లలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారాపొందినలబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా "ఎర్రకోట జగనన్న" మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య జీలజీవన్ మిషన్ పథకంతో తీరుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇప్పటి వరకూ రూ. లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని వివరించారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎంజగనన్నకురానున్న ఎన్నికల్లోనూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వైఎస్సార్సీపీ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల యూత్ అధ్యక్షుడు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్



ఎమ్మిగనూరునవంబర్3విభారెన్యూస్.ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్ ఎన్.గంగి రెడ్డి పట్టణం నందలి కిబులా కాలనీ- 02, గాంధీ నగర్ -01 వార్డు సచివాలయాల యందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వార్డు సచివాలయం నందు పలు రిజిస్టర్లు పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, లబ్దిదారుల యొక్క లిస్టు లు పరిశీలించారు.ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

## ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపులు ఎర్పాటు తశీల్దారు వీరేంద్ర గౌడ్



పెద్దకడబూరు నవంబరు 03 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలంలో తశీల్దారు వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ వివిద గ్రామాల్లో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు వంటి సవరణలో చేయుటకు 4, 5 తేదీల్లో బిఎల్వోలు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారని తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 9వతేదీలోపల ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. శని, ఆదివారాల్లో బీఎల్వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో ఉండాలన్నారు. వివరాలకు తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చు అని తెలిపారు

## తీవ్ర వర్షాభావ పరిస్థితి దృష్ట్యా ఉపాధి హామీ పనులు కల్పిస్తాము ఎంపిడిఓ

ధర్మవరం నవంబర్ 3 మండలంలోని ఎంపిడిఓ, సచివాలయం సిబ్బందితో కలసి పోతుల నాగే పల్లి గ్రామం నందు కూలీలతో మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ఉపాధి హామీ పనులు కల్పిస్తామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది, దీనికి కూలీలు స్పందిస్తూ కొన్ని కుటుంబాల వారికి 100రోజులు పూర్తి అయ్యాయని తెలుపగా త్వరలో కరువు మండలాలకి అదనంగా 50 రోజులు వచ్చే అవకాశం ఉంటుందని ప్రస్తుతం 100 రోజులు పూర్తి కానీ కుటుంబాలు పనికి రావచ్చునని తెలియజేశారు. కాలువ పూడిక తీయుట చెక్ డ్యామ్ లో పూడిక తొలగించడం, పశువుల తాగు నీటికోసం కాటిల్ పాండ్ త్రవ్వకం పనులు మరియు అమృత్ సరోవర్ పని కలదని ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సౌజన్య కుమారి ,ఉపాధి సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**